మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

శుక్రవారం 12 జనవరి 2024


# ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో కాకుండా ఇతర పనులు చేయిస్తున్నట్లయితే కేసులు బుక్ చేయండి. బాలల పరిరక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై పోలీసు, విద్య, వైద్య, కార్మిక, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ సమితి అధికారులు, సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాలో జనవరి 1 నుంచి ప్రారంభమైందని జనవరి 31 వ తేదీ వరకు రానున్న 20 రోజుల వరకూ అన్ని శాఖల సమన్వయంతో కృషి చేసి తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను అక్రమ రవాణాకు, నిరాదరణకు గురవుతున్న బాలలను గుర్తించి వారి పునరావాసానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా 20 రోజులు జరిగే ఈ కార్యక్రమం పై అందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, బాలల పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. ఇందుకోసం నాగర్ కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ డివిజన్లుగా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఒక్కొక్క బృందంలో పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, నలుగు పోలీసు కానిస్టేబుల్స్, ఒక లేబర్ ఆఫీసర్ బాలల పరిరక్షణ అధికారి, చైల్డ్ లైన్ అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధితో కూడిన బృందాలు పకడ్బందీగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా పిల్లలను హోటళ్ళు, చిన్న పరిశ్రమలు, లేదా పత్తి చేలల్లో పనిచేస్తున్నట్లు గమనిస్తే సంబంధిత యాజమానుల పై కేసులు బుక్ చేసి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కొరకు ఆపరేషన్ స్మైల్ అనే కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు. 2014లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ సంవత్సరం ఒకసారి ఆపరేషన్ స్మైల్ మరోసారి ఆపరేషన్ ముష్కాన్ అనే కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులను పనుల నుండి విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొంత మంది చిన్నారులకు విముక్తి కల్పించి వారిని ఆశ్రమ పాఠశాలలు, ఇతర విద్యాలయాల్లో చేర్పించడం జరిగింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్ర సమీపంలో శిశు గృహ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కావలసిన భూమిని కేటాయించేందుకు కలెక్టర్ సనుకూలంగా స్పందించారు. జిల్లాలో ఇప్పటివరకు వివిధ పనుల్లో బల కార్మికులుగా పనిచేస్తున్న 27 మంది అమ్మాయిలను కేజీబీవీల్లో నమోదు చేయించి విద్యాభ్యాసన కొనసాగిస్తున్నట్లు మిగతా 2లో

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తాం..

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసనసభ ఎన్నికల కౌంటింగ్ కారణంగా డిసెంబర్ 3న నిర్వహించవలసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్ నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లాలో దివ్యాంగుల కోసం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్నిధి, శాంతివనం తో పాటు, ప్రైవేట్ ఆధ్వర్యంలో సైతం దివ్యాంగుల పాఠశాలలు నెలకొల్పి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుండడం, ఇందుకు జిల్లా యంత్రాంగం సహకారం అందించడం అభినందనీయమని అన్నారు . దివ్యాంగులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. దివ్యాంగులకు సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు, వారి అభ్యున్నతికి తాము ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. దేవరకద్ర శాసన న భ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను , ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చే విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్. మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలలో ఔట్సోర్సింగ్ ద్వారా తీసుకున్న వారిలో దివ్యాంగుల శాతాన్ని పరిశీలించి ఖాళీగా ఉన్నదివ్యాంగ పోస్టులలోవారిని తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా దివ్యాంగులకు ఇచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాలన్నింటిని ఎప్పటికప్పుడు ఇవ్వడం జరుగుతున్నదని, దివ్యాంగులు సకలాంగులను పెళ్లి చేసుకున్న సందర్భంలో ఇచ్చే ప్రోత్సాకాన్ని ఇకముందు కూడా జాప్యం లేకుండా ఇస్తామని, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ప్రతివారం సదరం శిబిరాలు నిర్వహించి దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిణి జ్యోతి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు. మిగతా 2లో



# మన మక్తల్‌ను.. మనమే బాగుచేసుకుందాం

- 18 ఏళ్ల ఫైలు.. 18 రోజుల్లో కదిలింది
- 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటా
- మంత్రుల వద్ద పూర్తిస్థాయిలో యాక్సెస్ ఉంది
- మక్తల్‌లో డిగ్రీ కాలేజీ లేకపోవడం దారుణం
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** మన మక్తల్‌నియోజకవర్గాన్ని మనమే బాగు చేసుకుందామని, గతంలోలాగా కాకుండా మండల సమావేశాలను భిన్నంగా నిర్వహించుకుందామని, మంత్రులతో పూర్తిస్థాయిలో తనకు యాక్సెస్ ఉందని, సంగంబండ పునరావాస ప్యాకేజీకి సంబంధించిన 18 ఏళ్ల ఫైలు కేవలం 18 రోజుల్లో కదిలిందని...ఇప్పటికే రైతులందరికీ టోకెన్లు వచ్చాయని, పండుగ తర్వాత వారి అకౌంట్లలో జబ్బులు జమ అవుతాయని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఎంపీపీ వనజాదత్తు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్యసమావేశానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో మాదిరిగా సర్వసభ్యసమావేశాలు కాకుండా భిన్నంగా జరుపుకుందామని, పూర్తి స్థాయి సమస్యలపై అధికారులు వందశాతం సమాచారంతో రావాలని, గత సమావేశాల సందర్భంగా అడిగిన పనులపై చేసిన పనులను తెలపాలని సూచించారు. ఇప్పటికే వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి నియోజకర్గంలో వైద్యసదుపాయాలపై చర్చించానని అన్నారు. రాబోయే అతికొద్ది రోజుల్లో మక్తల్‌కు వైద్యారోగ్యశాఖ మంత్రి రానున్నారని, పూర్తిస్థాయిలో మక్తల్‌లో వైద్యసదుపాయాలు, అవసరాలపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వెంటనే సంగంబండ పునరావాస ప్యాకేజీ ఫైల్ కదిలిందని, ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయక ముందే ఫైలుకు ఓకే చెప్పారని, ఇప్పటికే రైతులకు టోకెన్లు జారీ అయ్యాయని, రెండు మూడు రోజుల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ కానుందని ఎమ్మెల్యే తెలిపారు. నగదు అందిన వెంటనే సంగంబండ బండరాయి తొలగించి, పెండింగ్ పనులు పూర్తి చేసి మిగతా గ్రామాలకు సైతం సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వీటితో పాటు అనుగొండ, భూత్పూర్, ఉజ్జెల్లి కి సంబంధించిన పెండింగ్ ఫైల్ క్లియర్ కానుందన్నారు. నియోజకవర్గంలోని ఏయో గ్రామాలకు రోడ్లు లేవో వాటిపై ఇప్పటికై ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశామన్నారు. అతి త్వరలో రోడ్లు లేని గ్రామాలకు బీటీ రోడ్లు రానున్నాయని, దశాబ్దాల కలకు తెర పడనుందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయితీ భవనం, స్కూళ్లకు భవనాలు ఉండాలని, శిథిలావస్థకు చేరుకున్న వాటి వివరాలు అందజేయాలన్నారు. మక్తల్ మండలంలో సబ్ స్టేషన్ల సంఖ్యను పెంచాల్సి ఉందని, అనుగొండ, రుద్రసముద్రంలలో నూతన సబ్ స్టేషన్లకు సంబంధించి సంబంధిత మంత్రికి నివేదిస్తామన్నారు. సత్యారం నుంచి గద్వాల్ వైపు రోడ్లు, మిగతా 2లో



# 300 పడకల జిల్లా ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలో 300 బెడ్స్ జిల్లా ఆసుపత్రి నందు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి సమీపంలో 300 వందల పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారితో కలిసి, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, స్థానిక సంస్థల కలెక్టర్ అపూర్వ చౌహాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు .మౌలిక సదుపాయాలను, విద్యుత్తు, వాటర్ కనెక్షన్ వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ,కాంట్రాక్టర్లకు సూచించారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సను అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టికి పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలో అన్నిరకాల వైద్యానికి సంబంధించిన పరికరాలను వైద్యులను అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించి, ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రజలకు ఇక్కడనే వైద్యం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేట్ మార్కెట్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి అన్ని విధాలుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్వరలో అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంపౌండ్ వాల్ ,సి.సి రోడ్లు , మెంటేనేన్స్ కు ఒక ఎంప్లాయ్ ని పెట్టాలని అన్నారు. స్వీపర్లకు జీతాలు వచేటట్లు మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 జనవరి 2024

## విజయవంతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. ఓపెన్ స్కూల్ ద్వారా అర్హతను బట్టి ఇంటర్ మరియు టెన్త్ క్లాస్ అడ్మిషన్ చేయించి పరీక్షలు రాయిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటివరకు 40 మంది పై కేసులు నమోదు చేసి నాలుగు లక్షల రూపాయల జర్మానాలు విధించినట్లు లేబర్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు ఎస్పి రామేశ్వర్, బాలల సంక్షేమ సమితి చైర్మన్ లక్ష్మణరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా లేబర్ అధికారి షఫీ ఉద్దీన్, బాలల పరిరక్షణ అధికారి శ్రీశైలం, జిసిడిఓ సూర్యచైతన్య, వివిధ శాఖల మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తా..

(మొదటి పేజీ తరువాయి)

దివ్యాంగుల సంఘాల తరపున శ్రీనివాస్, అందుల అసోసియేషన్ కార్యదర్శి ముంతాజ్, చిక్కాహరీష్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, దివ్యాంగులకు 6 గ్యారంటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని,లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని మహబూబ్నగర్లో ఏర్పాటు చేయాలని, బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణానికి అవకాశం ఇవ్వాలని, దివ్యాంగుల పోస్టుల భర్తీకి స్పెషల్ రిక్రూట్మెంట్ చేయాలని కోరారు. "బేటి బచావో బేటి పడావో " దివ్యాంగుల గోడపత్రికలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడంతో పాటు, ఆలింకో కంపెనీ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేసిన వారికి సన్మానం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు లయన్ నటరాజ్ ,బ్రహ్మ మానసిక వికలాంగుల కరస్పాండెంట్ గన్నోజు చంద్రశేఖర్ రెడ్డిస్ ల్యాబ్ నుండి అరుణ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మనమే బాగుచేసుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

అనుగొండ రహదారిలకు నిధులు మంజూరయ్యాయని, దీంతోపాటు నారాయణపేట రోడ్డు పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాంట్రాక్టర్లకు పెండింగ్ నిదులు జమ చేస్తున్నామని, గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వనందునే పనులు ఆపారని, ఇకపై రోడ్ల పనులు ఆగే పరిస్థితి ఉండదని, అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు. సంగంబండ, గుడిగండ్ల, జక్లేర్‌లకు హెల్త్ సెంటర్లతోపాటు కర్ని పీహెచ్ సీలో ఎంబీబీఎస్ వైద్యుడిని ఏర్పాటుచేయాలని సంబందిత ఎంపీటీసీలు కోరారు.సత్యసాయి కార్మికుల జీతాలకు సంబందించిన విషయం వెంటనే పరిష్కరించి, తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని, మరోసారి జీతాల కోసం కార్మికులు సమ్మె చేసే పరిస్తితి రావద్దని అదికారులను ఆదేశించారు. మఖ్తల్ పరిసరాల్లో రైల్వే గోదాములు ఏర్పాటుచేసి యూరియాను రైల్వేలలో తీసుకువస్తే, రైతులకు దాదాపుగా యాభై రూపాయలు తక్కువలో యూరియా లభిస్తుందన్నారు. మఖ్తల్ పశువుల సంతకు ఎంతో ప్రాచుర్యత ఉందని, 1952 నుంచి మఖ్తల్ అలాగే ఉందని, ఇకపైన అయినా మన మఖ్తల్ ను మనమే బాగుచేసుకుందా మన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజీ లేకపోవడం దారుణమని, వేటంటనే డిగ్రీ కాలేజీ ప్రారంభించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. దీంతోపాటు ఫైర్ స్టేషన్, గురుకుల పాఠశాల, సంతకోసం ప్రభుత్వ భూములు పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ సువర్ణరాజ్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. పండుగ తర్వాత మహిళలకు బ్యుటీషియన్ కోర్సును ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎం తెలిపారు. అనంతరం సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామేశ్వరి, ఎంపీడీవో సద్గుణ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడాలన్నారు. మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,ఆర్.డి.ఓ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, డీఎమ్ హెచ్ ఓ శశికళ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల, హాస్పిటల్ సుపరింటెన్డెంట్ డాక్టర్ కిషోర్, ఎస్ ఇ బాష్కర్, మిషన్ బగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువమందికి కూలీలకు పని కల్పించే విధంగా చూడాలి

### - జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ మంది కూలీలకు పని కల్పించే విధంగా చూడాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా పరిషత్తు కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో నిర్వహించిన జిల్లా పరిషత్ రెండవ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ,ఉపాధి హామీ పథకం కింద 2023 –24 లో 1.38 లక్షల జాబ్ కార్డులు ఇచ్చినప్పటికీ ఇంకా మరింత మందికి ఈ పథకం కింద పని కల్పించాలని అన్నారు. పండ్ల తోటల పెంపకం, గిరి వికాసక పథకం, మిషన్ బగీరథ ,చేనేత మరియు జౌళి, దేవదాయ, యువజన మరియు క్రీడా శాఖల అభివృద్ధి పనుల పై జరిగిన సమీక్ష సందర్భంగా పనులలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కోయిలకొండ జడ్పీటీసీ, డిప్యూటీ సీఈవో జి.మున్నీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లోపాలు ఉంటే సరిదిద్దుకుందాం ఆసుపత్రి అభివృద్ధికి బాటలు వేద్దాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్‌న్యూస్:** లోపాలు ఉంటే సరిదిద్దుకుందాం అభివృద్ధి కి బాటలు వేద్దాం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ మూడవ సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రి పేదలకోసం పనిచేయాలని, ఏ ఒక్కరికోసమో కాదన్నవిషయాని అందరూ గుర్తించుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన నష్టాలకు స్వస్తి పలుకుదాం అని ఆయన పిలుపునిచ్చారు. హాస్పిటల్ ముందు ఉన్న స్థలం ఏవిధంగా ఉపయోగపడుతుందో చైర్మన్ గారితో చర్చించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రెవెన్యూ ను ఏ ఒక్క వ్యక్తి కోసమో, లేక ఏ ఒక్క కుటుంబం సంతోషంగా ఉండడం కోసమో పనిచేయకుండా, పేదల సంక్షేమానికి పనిచేయాలని ఆయన సూచించారు. లక్షల మంది పేదలకు ఆరోగ్యాన్ని ప్రసాదించే ఆసుపత్రిని మనం తప్పకుండా కాపాడుకొని ఉన్నతంగా తీర్చిదిద్దాం అని ఆయన చెప్పారు. ప్రజలనుంచి డబ్బులు తీసుకునే సైకిల్ స్టాండ్ మరియు ఆసుపత్రి ఆవరణలో హెూటల్ నిర్వాహకులు డబ్బులను ఆసుపత్రి కి చెల్లించకపోతే వెంటనే వారిని తొలగించాలి అని ఆయన ఆదేశించారు. సానిటేషన్ వ్యవస్థ మరియు పరిసరాలు పరిశుభ్రత పైన శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన అధికారులకు సూచించారు. స్టాఫ్ తక్కువగా ఉంది అని చెప్పారు అందుకోసం వాలంటరీస్ ను వినియోగించుకోవాలని, రిటైర్డ్ ఉద్యోగుల సేవలను కూడా ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఆసుపత్రి స్టాండెడ్ ను పెంచే దిశగా కలిసి ముందుకు పోదాం అని ఆయన చెప్పారు. మార్పు రావాలి అని కోరుకున్నవాళ్ళం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చింది. పేదలకు ఉపయోగపడే విధంగా మన సేవలు ఉండాలి అని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఆసుపత్రి అభివృద్ధి కి ఉపయోగిస్తా అని ఆయన హామీ ఇచ్చారు. రోగులకు సరియైన రీతిలో సహకరించి మంచి వైద్యం అందించేందుకు వైద్యులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రపోజల్స్ తయారుచేసి కలెక్టర్‌కి లేదా నాకు కానీ ఇవ్వాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ హాస్పిటల్‌గా మార్చుటకోసం అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నూతన బోర్డు సభ్యులు గా డాక్టర్ సామ్యూల్, రాఘవేందర్, మహ్మద్ సాదుల్లాలను నియమించినందుకు హాస్పిటల్ చైర్మన్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణాసుదాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రవి నాయక్, డాక్టర్ రమేష్, డాక్టర్ సామ్యూల్, డాక్టర్ రాంమోహన్ , డాక్టర్, హన్మంతు, డాక్టర్ రుషికేశ్, ఆర్‌యంఒ సునీత, లయన్ నటరాజ్, గిరి ప్రసాద్ రెడ్డి, డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ క్రిష్ణ, హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ గెలల స్వీకరణ కేంద్రము ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి



**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ రోడ్డుకు మందిపల్లి వెంకట్ రెడ్డి రైస్ మిల్ దగ్గర పామాయిల్ గెలల స్వీకరణ కేంద్రం ప్రారంభోత్సవం ను గురువారం నారాయణపేట, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ టిఎస్ ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ నారాయణపేట జిల్లాలో పామాయిల్ రైతులకు అవగాహన తరగతులు నిర్వహించి, ఆయిల్ ఫామ్ పంటలో నూతన పద్ధతులు, అంతర్ పంటల నిర్వహణ, మంచి మేనేజ్మెంట్ పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని కోరారు. ఈ గెలల స్వీకరణ కేంద్రమును ఆయిల్ ఫామ్ రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఆయిల్ ఫామ్ పంటను పూర్తిస్థాయిలో దీని ప్రయోజనములు రాబోయే రోజుల్లో రైతులకు తెలియజేసి దీని యొక్క లాభాలను వివరించాలని తెలిపారు. రైతులు ఎప్పుడు సాధారణ పంటలు పండించే విధంగా కాకుండా కొత్త పంటలను పామాయిల్ ను పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, టిఎస్ ఆయిల్ పేడ్ టెక్నికల్ మేనేజర్ జన్ను సత్యనారాయణ, ఓఎస్డి చంద్రమోహన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ ఎండి మోహిన్, రాధాకృష్ణ, డిప్యూటీ మేనేజర్ డిహెచ్ఎస్ఓ సాయి బాలు, హెచ్ ఓ స్వప్న, ఆయిల్ ఫెడ్ సిబ్బంది, పామాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఐజ మున్సిపాలిటీ - అభినందించిన కమిషనర్, స్పెషల్ అధికారి



**అల్లంపూర్/ ఐజ మేజర్ న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రజలకు అందించాలని దృఢ సంకల్పంతో గ్రామాలలో మున్సిపాలిటీలలో ప్రజా పాలనను ప్రత్యేక అధికారులతో ఏర్పాటుచేసి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ప్రజాపాలనలో ప్రతి పేద కుటుంబానికి అందాలని దరఖాస్తు ఫారాలను ఈనెల ఆరో తేదీ వరకు అధికారులు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా హైజా మున్సిపాలిటీలోని 20 వార్డులలో 7939 మంది లబ్ధిదారులు ఉండగా అందులో 8766 దరఖాస్తులు ప్రజాపాలనలో రావడం జరిగిందని ఐజ మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తెలిపారు. ప్రజా పాలనలో ఇతరులు 93 దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొత్తం దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి గురువారం పూర్తి కావడంతో రాష్ట్రంలోనే రెండోవ ఐజ మున్సిపాలిటీగా పూర్తి చేయడం జరిగిందని కమిషనర్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ నియోజకవర్గం లో ఐజ మున్సిపాలిటీ 20 వార్డులలో పెద్ద మున్సిపాలిటీగా ఉన్నదని 8766 దరఖాస్తులు రావడంతో మున్సిపాలిటీ సిబ్బంది ఎంతో చాకచక్యంగా అతి కొద్ది రోజులలోనే ఆన్లైన్లో దరఖాస్తులు పూర్తి చేయడం చాలా సంతోషకరమని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రతి ఒక్క దరఖాస్తును వృధా చేయకుండా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాల నిబంధనల ప్రకారం ఐజ మున్సిపాలిటీలో వచ్చిన 876 దరఖాస్తులను పూర్తి చేసి రాష్ట్రంలోనే రెండవ మున్సిపాలిటీగా ఆన్లైన్లో నమోదు చేయించడంతో ఐజ మున్సిపల్ కమిషనర్ను సిబ్బందిని స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన శ్రీధర్ బాబు వారిని ప్రత్యేకంగా అభినందించారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బియ్యం సంతోష్ కుమార్ ఆదేశాలతో ఐజ మున్సిపాలిటీలో ప్రజా పాలనలో వచ్చిన 876 దరఖాస్తులను దిగ్విజయంగా ఆన్లైన్లో నమోదు చేశామని కమిషనర్ అన్నారు అటు ప్రజలు ఇటు మునిసిపల్ సిబ్బంది సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల పట్ల యువత మక్కువను పెంపొందించుకోవాలి

### - ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ జడ్పిటిసి కేతేపల్లి రవి



**పానగల్ (మేజర్ న్యూస్ ):** గ్రామాలలోని యువత క్రీడల పట్ల మక్కువ పెంపొందించుకోవాలని మాజీ జెడ్పిటిసి ప్రస్తుత వెంగళాయిపల్లి ఎంపీటీసీ కేతేపల్లి రవి అన్నారు. మండల పరిధిలోని దావుత్ ఖాన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేతేపల్లి రవి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ముందు ఉంటారని భరోసా కల్పించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు, అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను మాజీ జడ్పిటిసి రవి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నగేష్ నాయుడు, బహదూర్ గూడెం సర్పంచ్ విష్ణు నాయుడు, నిజామాబాద్ సర్పంచ్ అంజి, కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య రాము యాదవ్, లోకా రెడ్డి, రాంచందర్, నిర్వాహకులు అశోక్, సూర్య మోహన్, మహేష్, హుస్సేన్,రమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటిచెప్పాలి - ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటిచెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 217 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తొలిసారిగా స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ఘనంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఒడ్డెర పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తానని చెప్పారు. పాఠ్యాంశాలలో ఓబన్న చరిత్ర ఉండేవిధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. అన్ని రకాల సంక్షేమ పథకాలను అందరికీ అందించేందుకు కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది అని తెలిపారు. బిసి సంక్షేమ అధికారిణి ఇందిర, వడ్డెర సంఘం నుండి పి యాదయ్య, వెంకటయ్య, ఊశన్న, చంద్రయ్య, పి.సురేష్, కె శ్రీను, వెంకటేష్, యాదయ్య, రెడ్ క్రాస్ అధ్యక్షుడు లయన్ నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యువజన ఉత్సవాల్లో శివ కుమార్

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మహారాష్ట్రలోని నాశిక్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొంటున్నారని మహబూబ్నగర్ జిల్లా యువజన అధికారి కోటా నాయక్ తెలిపారు. ఈ నెల 12-16 రోజుల కార్యక్రమంలో భారత్ నుంచి అన్నీ రాష్ట్రాల ఉత్తమ యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు, స్వామివివేకానంద జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనడం చాలా గర్వంగా ఉందని శివ కుమార్ పేర్కొన్నారు.

## చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఆర్ బి ఎస్ కే బృందం వైద్య శిబిరం నిర్వహించారు. జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలకు డా. సునీల్ బృందం ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేస్తున్నట్టు తెలిపారు. 40 మంది చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేసినట్టు తెలిపారు. చిన్నారులను పరిశుభ్రంగా ఉంచాలని, పోషక ఆహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నీలా, అంగన్వాడీ ఆయా యాదమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కోడ్గల్ విద్యార్థులు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన అండర్ 17 రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జడ్చర్ల మండలం కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. అండర్ 17 బాలికల విభాగం నుండి పదవ తరగతి విద్యార్థిని జె .నందిని, బాలుర విభాగం నుండి 10వ తరగతి విద్యార్థి యం. సక్కురాం రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈనెల 16 నుండి 21 వరకు మధ్యప్రదేశ్‌లోని షాజాపూర్‌లో జరిగే 67వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాల బాలికల జాతీయ చాంపియన్ షిప్‌లో తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ మేరకు పాఠశాల జిహెచ్ఎం మారేపల్లి శ్రీనివాసులు, పి ఈ టిలు శంకర్ నాయక్, అశోక్, ఉపాధ్యాయులు షరీఫ్, గోబ్రియ, వెంకటేశ్వర్లు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## జిల్లా కలెక్టరెట్ ముందు నవాబ్‌పేట దళిత లబ్దిదారుల ధర్నా



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** గత రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు దళితుల ఆత్మ గౌరవంతో బ్రతకాలని తలపెట్టిన దళిత బంధు కార్యక్రమం అసెంబ్లీ ఎన్నికల ముందు వచ్చిన రెండవ విడత సెలెక్ట్ ఐన లబ్ది దారులందరికి దళిత బంధు అమలు చేయాలని అలాగే దళిత బంధు కార్యక్రమన్ని నిరంతరం కొనసాగించాలని ఇటీవల అధికారంల్లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధును రద్దు చేయాలని చూస్తే సాహించేది లేదని నవాబ్ పేట దళిత లబ్దిదారుల అందరూ మహబూబ్ నగర్ కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి నవాబు పేట్ మండలం నుండీ దళిత బంధు లబ్దిదారులు కాకర్ల పహాడ్, సిద్దోటం, రుద్రారం, యన్మన్ గాండ్ల, నవాబు పేట్, కొండాపూర్, కొల్లూర్ అమ్మాపూర్, లింగంపల్లి, కేశరావుపల్లి, తదితర గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు. మాజీ యం.పి.పి. శ్రీనివాస్, హన్మంత్, డప్పు బాలకృష్ణ, అంబేద్కర్, ఆశన్న, కొండాపూర్ బాల్‌రాజ్, శంకర్, లింగం, ప్రకాష్, సంపత్, దాదాపు మండలం నుండి 50మంది లబ్ది దారులు వచ్చి నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**గండీడ్ మేజర్ న్యూస్:** గురువారం గండీడ్ మండలం వెన్నచేడ్, లింగాయపల్లి గ్రామాలలో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, సేవా రత్న అవార్డు గ్రహీత వెన్న ఈశ్వరప్ప,ఏవి.రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు మహిళ ఉచితంగా ఉజ్వల గ్యాస్,ఉచిత రేషన్ బియ్యం,ముద్ర లోన్స్ ప్రధానమంత్రి జీవనజ్యోతి,ప్రధానమంత్రి సురక్ష యోజన స్కీమ్, ఆరోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్య ఖర్చులకోసం 10 లక్షల రూపాయల అందే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.రైతులకి డ్రోన్ ద్వారా మందుల పిచికారి అవగాహన కల్పించారు. అనంతరం వెన్నచేడ్ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు వాసుపల్లి నవీన్ కుమార్ ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆయనను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప ప్రతి బిజెపి కార్యకర్తకు ఆపదలో అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి,గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు ప్రభు నాయక్,ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి మల్కయ్య, బాలరాజ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బాలయ్య,శక్తి కేంద్రం ఇన్చార్జులు భద్రేశ్వర్, రాములు, నరేందర్,బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, హరీష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నూతన కార్యవర్గం ఎన్నిక



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికగా జిల్లా అధ్యక్షులుగా వెంకట్ రాములు, కార్యదర్శిగా కౌకుంట్ల మండల సాంబశివుడు, ఉపాధ్యక్షులుగా చేన్నయ, కుర్మయ్య, సహాయ కార్యదర్శులుగా తిమ్మయ్య, కోశాధికా రిగా వెంకటరాములతో పాటు, 23 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఈనెల 28న రాష్ట్ర మహాసభ వనపర్తి జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది .కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు మరియు అధ్యక్షులు వెంకట రాములు తెలిపారు.

## విద్యార్థులకు స్కాన్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మండంలోని మార్చాల, తోటపల్లి, గుండూర్, గ్రామాలలోని జిల్లా ఉన్నత పాఠశాలాల పదవ తరగతి చదువుతున్న తెలుగు,ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన స్కాన్ అండ్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాలను ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ మారుతున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా స్కానింగ్ పాఠ్య పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఫోన్ ద్వారా స్మార్ట్ ఫోన్ ద్వారా విద్యార్థులు తమ సబ్జెక్టులను స్కాన్ చేసినట్లయితే అందులో పూర్తి వివరాలు సమకూర్చడం జరిగిందన్నారు, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఇంటిదగ్గర స్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేయడంతో పాఠ్యాంశం తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఎస్ఎంసి చైర్మన్ వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దిన్,మాజీ ఎంపీటీసీ జలాల్, రామచంద్రయ్య గౌడ్,తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జంగయ్య గౌడ్,వార్డు సభ్యులు భాస్కర్ ,గౌసుద్దిన్, సుధాకర్ రెడ్డి మాజీ చైర్మన్ తాండ్ర వెంకటయ్య, మేకల పాండు,శ్రీను, ఏజస్,అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి,పాండు, పోలే రవి,పరమేశ్వర్,ఫౌండేషన్ సభ్యులు గొడుగు మల్లయ్య, అవ గణేష్, మొహమ్మద్ హాసన్,బొల్గం శివ గౌడ్, శ్రీను నాయక్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతుల ప్రదానంలి. స్వామి వివేకానంద హనుమాన్ యూత్ సభ్యులు ఎం. గంగాధర్ యాదవ్, కాళ్ళ రాఘవేంద్ర మరియు సిట్టి రాజుల శివ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కళాశాల, పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి శ్రీమతి గాయత్రి పృథ్వీరాజు, సర్పంచ్ శ్రీమతి వినీలా రాణి, ఎంపిటిసి శ్రీ ఎల్లస్వామి, ఎంఆర్వో శ్రీ మురళి హాజరయ్యారు. హనుమాన్ యూత్ సేవలు అభినందనీయం: ఎంపిపి శ్రీమతి గాయత్రి పృథ్వీ రాజు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పలు సేవా, క్రీడా కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్న హనుమాన్ యూత్ సేవలు వెలకట్టలేనివని ఎంపిపి శ్రీమతి గాయత్రి పృథ్వీ రాజు హనుమాన్ యూత్ సేవలను కొనియాడారు. మండల కేంద్రంలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ పట్టణ అభివృద్ధిలో తమవంతు పాత్రను నిర్వహిస్తున్నారన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర గౌడ్, పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు, లెక్చరర్ కురుమూర్తి, శరత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు చెన్నారంలో గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని సైఫాబాద్ సామాజిక విజ్ఞాన కళాశాల బి.యస్.సి అగ్రికల్చర్ చదువు తున్న విద్యార్థులు 10 మంది 2 నెలల పాటు చెన్నారం గ్రామంలో ఉంట్టు గ్రామంలోని ప్రజలతో మమేకమై ఉంట్టు గ్రామీణ కుటుంబం స్థితిగతులపై విశ్లేషణ అత్మక అధ్యయనం చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ రమేష్ మరియు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అనిత తెలిపారు. ఈరోజు గ్రామంలో గ్రామ ముఖచిత్రం గ్రామ పంచాయతీ దగ్గర వేసి ప్రజలకు ఆరోగ్యం,పోషన, విద్యా ప్రాధాన్యం, వివిధ రకాలు వృత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అనిత, భవానీ అంగన్వాడీ టీచర్లు రేణుకా, రమాదేవి, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి,మల్లమ్మ, గ్రామ ప్రజలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని శ్వేత విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణంలో వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుహార, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం డైరీ ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు టీ.కిశోర్ అధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర 2024 డైరీ ఆవిష్కరణ చేశారు. రైతులకు అండగా నిలిచి రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కిశోర్ అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు దేశం వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు గౌసుద్దిన్, రైతు సంఘం సభ్యులు శేషిరెడ్డి, డొక్కా రామకృష్ణ, భాస్కర్ రెడ్డి, గెల్వలయ్య,తలసాని ప్రవీణ్ రెడ్డి, ఖాజా పాషా, బీరయ్య, జగన్ రెడ్డి, తాజుద్దీన్,రైతులు తదితరులు ఉన్నారు.

## మత్స్యకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కురుమయ్య చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగానముని స్వాతి కురుమయ్య సహకారంతో ఏర్పాటుచేసిన క్యాలెండర్లను మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అల్లోజి అధ్యక్షతన మండల కేంద్రంలోని మత్స్యకార భవనంలో సమావేశం ఏర్పాటు చేసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కురుమయ్య మాట్లాడుతూ మత్సకారులు ఐక్యతగా మెలుగుతూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ప్రతి గ్రామాలలోని చెరువులను కుంటలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని సూచించారు మస్యకారుల ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజినపల్లి మాజీ సర్పంచ్ గంగన మౌని తిరుపతయ్య సీనియర్ నాయకులు సూపర్ బాలస్వామి ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని డబ్బు చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇచ్చి పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర నాయకులు బల్గేరా ఉషన్ అన్నారు. గురువారం రోజు అల్లంపూర్ లోని హరిత టూరిజం లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ముందుగా వాటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గేరా ఉషన్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్రంలో ఉన్న మాదిగలు డప్పు, చెప్పు, వృత్తిదారులకు పెన్షన్లు ఇవ్వాలని అన్నారు. అలాగే పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఊరు ఊరు దండోరా వేసి మేలుకొలుపుతుందని డప్పు ప్రాచీన కళారూప వాయిద్యం అని చెప్పు డప్పును తమ జీవితంలో భావం చేసుకున్న మాదిగలు తమ జీవితాన్ని సమాజానికి అర్పించారన్నారు. గత ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు బీడీ కార్మికులకు చేనేత కార్మికుల కులవృత్తిదారులకు ఏ విధంగా పెన్షన్ ఇచ్చిందో అదే విధంగా మాదిగ కులవృత్తులకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 29న జిల్లా సన్నహాక సదస్సు విజయవంతం చేసి వారి సమస్యల పైన ఫిబ్రవరి 29న చలో హైదరాబాద్ పోరు గర్జనకు డబ్బు చెప్పు పారిశుద్ధ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పోగు ప్రేమ్దాస్ మల్లెపూవు లక్ష్మణ్ జయన్న కిరణ్ ప్రసాద్ నరేష్ చందు పాల్గొన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి - మండలవ్యవసాయ అధికారి రాజేష్ కన్నా

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతు సోదరులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండలవ్యవసాయ అధికారిరాజేష్ కన్నా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి 2023-24 సంవత్సరానికి సంబంధించిన రైతు బంధుకు ఇప్పటి వరకు దరకాస్తు చేసుకోని రైతులు ఈ నెల 12 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. రైతుబంధుకు దరఖాస్తు చేసుకునే రైతులు సంబంధిత ఏఈఓ లకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్సులతో దరఖాస్తు ఫారం నింపి ఏఈఓ లకు అందించాలన్నారు. ఇదివరకే రైతు బంధు నగదు అందుతున్న రైతులు మరల దరఖాస్తు చేసుకునే అవసరం లేదని ఏవో తెలిపారు.

## ముగ్గులు సంస్కృతిలో భాగం : 24వ,వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ముగ్గులు భారతీయ సంస్కృతిలో భాగమని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక తాలూకా క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రంగుల ముగ్గులు వేసి అలరించారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబర్చిన విజేతలకు, వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి బహుమతులను అందజేశారు. ప్రథమబహుమతి చంద్రకళ రూ.5116, ద్వితీయ, బహుమతి విజయలక్ష్మి రూ.3116, అందుకున్నారు. జాతీయ సాహిత్య పరిషత్ జడ్చర్ల శాఖ అధ్యక్షులు పద్మ లీల, బాలమణి, విజయలక్ష్మి న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహారావు, సాయన్న, కనకప్ప, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, ప్రశాంత్, గోవర్ధన్, కిరణ్, కర్ణాకర్, రాఘవేందర్, రాధాకృష్ణ, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## గడపగడపకు అయోధ్య రామ మందిర అక్షింతలు, కరపత్రాల పంపిణీ



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్‌పట్టణం ఏడవ వార్డులో గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతల పంపిణీలో భాగంగా రేణుక నరసింహ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిర అక్షింతలు, కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది, ఇందుకు కాలనీవాసులు అయోధ్య రామమంది అక్షింతలు చేరవేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా రేణుక నరసింహ మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే రామమందిరం నిర్మాణానికి పూనుకొని నిర్మాణమే కాకుండా, ప్రతి ఇంటికి ప్రతి గడపకు అయోధ్య రామ మందిరం అక్షింతలు చేరే విధంగా చేయడం, దానిలో మమ్మల్ని భాగస్వాములు చేయడం మాకు సంతోషంగా ఉందని తెలిపారు, అలాగే ప్రతి ఇంట్లో జనవరి 22వ తేదీన పూజ చేసి, ఈ అక్షింతలను ఉంచి ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో కుర్వ బాలు, కుర్మయ్య,జయలక్ష్మి, మేఘన, మహేశ్వరి, మాధవి, త్రివేణి, హరికృష్ణ, రామకృష్ణ, పవన్ కుమార్, సాయి, వంషిక, విశ్వలోచన్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు : మాజీ డీఈవో



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశా మేరకు 9, 10 వ తరగతి విద్యార్థులకు కరోనా సమ యంలో బాగా ఎడ్యుకేషన్‌కు దూరం కావడం వల్ల పూర్వపు మాజీ డీఈవో విజయ్ కుమార్ డిజిటల్, ఐఎఫ్‌సి ఛానల్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా మాజీ డిఇఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ మనిషి ఎంత చదువుకుంటే అంతా ఎదుగుతాడు, జ్ఞానమే సంపద అనే విషయంపై విద్యార్థులకు చెప్పడం జరిగింది. విద్యార్థులు ఏమీ చదవాలంటే పుస్తకాలే చదవాలి, పుస్తకాలు ఎంత చదువుతే అంత ఆస్తి పెరుగుతుంది. దీని ఉద్దేశం వాట్ రీడ్ ఇట్ టుడే అంటే ఈరోజు ఏమి చదవాలి అని విద్యార్థులు ప్రశ్నించుకోవాలి అని మాజీ డీఈవో విజయ్ కుమార్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తపోవన్ పాఠశాలలో గురువారం నాడు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 31 జట్లకు గాను ఉన్నత పాఠశాల విభాగంలో మొదటి బహుమతి శ్రీ బిందు. టీమ్ కు, రెండవ బహుమతి సంధ్య .టీమ్ కు, తృతీయ బహుమతి సంగీత టీమ్ కు వచ్చాయి. మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి సాయి వర్ష టీమ్ కు, రెండవ బహుమతి దీక్షిత టీమ్ కు వచ్చాయి. ప్రాథమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి సుష్మిత టీమ్ కు, రెండవ బహుమతి స్పందన, టీమ్ కు, తృతీయ బహుమతి మేఘవర్ష. టీమ్ కు వచ్చాయి. అని పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, అనురాధ, భవాని, ఉమ, సభిహా, శిరీష, మాధురి, సరిత, పావని, కల్యాణి, అపర్ణ, స్వప్న పాల్గొన్నారు.

## మండలప్రింట్ మీడియా అధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర గురువారం దామరగిద్ద మండల ప్రింట్ మీడియా అధ్వర్యంలో నారాయణ పెట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి పుష్పగుచ్ఛంతో పాటు శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపా రు ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, నర్సింహ, భాస్కర్ రెడ్డి, హన్మ%శీ%తు, పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి అన్నారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికులు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం హ రిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.విపరీతంగా ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని, మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రజలపై రుద్దుతుందని ఆరోపించారు. స్వాతంత్రానికి పూర్వమే వచ్చిన కార్మిక, రైతు చట్టాలను తుంగలో తొక్కి కార్పోరేట్లకు అనుకూలమైన చట్టాలను తెస్తుందన్నారు. కార్మికులను ప్రజలను చీలుస్తూ మతోన్మాద విధానాలతో ఓట్లను రాబట్టుకోవడానికి కార్మికులను ప్రజలను రైతాంగాన్ని గందరగోలానికి గురి చేస్తుందన్నారు. కోట్లాదిమంది ఆధారపడి పనిచేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని వివరించారు.కార్పొరేట్ మతోన్మాద ప్రభుత్వానికి చరమగీతం పలకాలని నెల రోజులపాటు కార్మికుల కుటుంబాలను కలిసి ఇంటింటికి కరపత్రం పంచాలని ,గ్రూప్ మీటింగులు, జనరల్ బాడీ లు, గేటు మీటింగులు, విస్తృత సమావేశాలు నిర్వహించాలన్నారు. సిఐటియు నాయకులు దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి, నాయకులు సత్తయ్య వర్ధ గాలెన్న, తిరుమలయ్య, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, వేణుగోపాల్, గొనేల రాములు ,మణికొండ రాజు ,పడాల వెంకటయ్య ,గోనెల ఆంజనేయులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎంపీపీ బరిగెల సుదర్శన్



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహ దపడతాయని ఎంఎంపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపియల్ 14 క్రికెట్ టోర్నమెంటును స్థానిక నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ నాయకులు వెంకటరెడ్డి. మల్లయ్య. పర్వతాలు. బిఎస్ఎన్ఎల్ ఆర్గనైజర్స్ నిసార్. భాస్కర్. గోపాల్. గ్రామ పెద్దలు గ్రామ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ శివ శివాని ప్రైవేటు పాఠశాల నందు సంక్రాం తి పండగ యొక్క విశిష్టత గురించి. విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగేలా అనేక కార్యక్రమాలు పాఠశాల యజమాన్యం శ్యాంసుందర్ ఈశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయాలు రోజురోజుకీ కనుమరు గుతున్న తరుణంలో చిన్నారులకి వాటి విశిష్టతను తెలియజేసేందుకు వేడుకలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు హెూండా యూనికార్న్‌కు వేలంపాట

**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజు అల్లంపూర్ ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు హెూండా యూనికార్న్ కు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని అల్లంపూర్ ఎక్సైజ్ సీఐ హనుమాన్ నాయక్ తెలిపారు. మహబూబ్నగర్ డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ వేలంపాటను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బైక్ నెంబర్ టిఎస్ 33 బి 6088 నెంబర్ గల వాహనం ను వేలంపాట వేలం జరుగుతుందని ఎవరైనా వేలంపాటలో పాల్గొనే వారు నిర్ణీత సమయంలో ఎక్సైజ్ కార్యాలయంలో ధారావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సీఐ తెలిపారు.

## 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ లెక్చరుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా విభాగం జిల్లా అధ్యక్షుడు డి సైదులు మరియు ప్రధాన కార్యదర్శి భగవేణి నరసింహులు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నోడల్ ఆఫీసర్ కార్యాలయ ఆవరణలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి శ్రీ జి వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరుకాగా రాష్ట్ర ప్రిన్సిపాల్ అసోసియేషన్ సహా అధ్యక్షులు శ్రీ రంగరాజుల మాధవరావు జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ వర్ధన్ రెడ్డి విశిష్ట అతిధులుగా హాజరై ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నాగర్కర్నూల్ జిల్లా విభాగం ఉపాధ్యక్షురాలు సుప్రజాత, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మి, లేడీ సెక్రటరీ పద్మావతమ్మ, కోశాధికారి బి.రవీందర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణయ్య, గంటా వినయ్ కుమార్, మదన్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు రవి ప్రకాష్, వెంకట్ రెడ్డి, లైబ్రేరియన్స్ అసోసియేషన్ బాధ్యులు కే. రవీందర్ రెడ్డి, నిరంజన్, విద్యా సాగర్, నోడల్ ఆఫీస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి నిరంజన్ జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

## గన్నోజి చంద్రశేఖర్‌కు ఘన సత్కారం



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం బ్రహ్మ మానసిక దివ్యాంగుల పాఠశాల డైరెక్టర్ ఏకో క్లబ్ చైర్మన్ గన్నోజి చంద్రశేఖర్ ను స్థానిక ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గత 23 సంవత్సరాలుగా దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి విద్యతో విత్ పాటు వారి అభ్యున్నతికి పాటుపడుతున్న గన్నోజి చంద్రశేఖర్ సేవలు సేవలు అభినందనీయమని వారు తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బ్రహ్మ మానసిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు అందర్నీ అలరింప చేశాయి. కార్యక్రమంలో కలెక్టర్ రవికుమార్ జాయింట్ కలెక్టర్ స్పెషల్ కలెక్టర్ డీ డబ్ల్యూ ఓ జ్యోతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పి ఆర్ టి యు, టి.యస్ కాలమాణిని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంమక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు శాసనసభ్యులుకి నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, నియోజకవర్గంలోని విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విద్యా-వైద్యం-వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని మక్తల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు నాణ్యమైన విద్యను అందేలా తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని, ఉపాధ్యాయుల 317 జి.ఓ బాధ్యత ఉపాధ్యాయుల సమస్యను, బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్లులు ఇతరాత్ర సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్, మాగనూర్,కృష్ణ,నర్వ, ఉట్కూరు మండలాల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, సంఘ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో రెవిన్యూ ఉద్యోగాలు ముందుండాలి

### - రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్ కే సీతారామారావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవిన్యూ ఉద్యోగులు ముందుండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఐదు గ్యారెంటీ ల దరఖాస్తుల ఆన్లైన్ నమోదులో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగులకు, అధికారులకు అవసరమైన మంచి సమాచారంలో డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. రెవిన్యూ ఉద్యోగస్తులకు కలెక్టర్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పరంగా సేవలు అందించేందుకు రెవిన్యూ ఉద్యోగస్తులు పునరంకితమౌతూ రెవెన్యూ శాఖను పూర్వ వైభవంగా రెవిన్యూ సిబ్బంది పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, జిల్లా అధ్యక్షుడు యం. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజమైనుద్దీన్, జిల్లా కోశాధికారి కరుణాకర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, తబిత రాణి, కార్తీక్ కుమార్, శ్రీనివాసులు, ఇబ్రహీం, సైదులు తహసిల్దార్లు జాకీర్ అలీ, డిప్యూటీ తాసిల్దార్లు ఖాజమైనదిన్ రఘు రెవిన్యూ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించడమే మోడీ లక్ష్యం

### - బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం మండలం పరిధిలోని సింగం దొడ్డి, మంగలిగడ్డ తండా లో గ్రామ సర్పంచ్ బాలమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా నిలుపలని సంకల్ప వికాసంతో అనేక సంక్షేమ పథకాలను ప్రేవేశ పెట్టారు . అందుకే ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని ఈ వికసిత భారత్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతీ ఒక్కరు ఈ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందే దిశగా ప్రయాణించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్( ఏపీజీవీబీ) అసిస్టెంట్ మేనేజర్ దత్తు రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భారతమ్మ బిజెపి ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శిలు జ్యోతి, యుగేందర్ వ్యవసాయ శాఖ నవతేజ, (ఈవో), వైద్య- ఆరోగ్యశాఖ అధికారి, అంగన్వాడి టీచర్స్ మండల నాయకులు భాస్కర్, రవీందర్ గౌడ్, నవీన్,విజయ్ కుమార్ గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు : అలరించిన చిన్నారుల రంగవల్లులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో సంక్రాంతి పర్వదిన వేడుకలలో గురు వారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో చిన్నా రులు వేసిన రంగు రంగుల రంగవల్లులు( ముగ్గులు) విద్యార్థుల వేషధారణలు మండల ప్రజలను అలరించాయి. ఈ సందర్భంగా చిన్నారులు ముందే సంక్రాంతి పర్వదిన వేడుకలు పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు .అదేవిధంగా మండల కేంద్రంలోని కేకే రెడ్డి, సిద్ధార్థ, శాంతినికేతన్ , మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆసక్తిగల విద్యార్థులకు సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సిపల్ బాలు ,స్వరూప , భాగ్యమ్మ, అనిత, షైనీ, పాష మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు, చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

# 87రాంపూర్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

### - డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్ :** స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే సంచార జాతి వడ్డెర కులానికే కాదు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారందరికీ సమాజంలో గౌరవం లభిస్తుంది అని వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు వడ్డె.రవికుమార్ అన్నారు. నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం రోజు ఉదయం వడ్డెర సంఘం నర్వ మండల అధ్యక్షుడు కర్ణ రవి కుమార్, గ్రామ అధ్యక్షుడు వడ్డె మనోహర్, ఉపాధ్యక్షులు కొన్నింటి రాములు మరియు వడ్డెర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకుల సమక్షంలో వడ్డె ఓబన్న 208వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె.రవికుమార్,రాంపూర్ గ్రామ అధ్యక్షుడు వడ్డె.మనోహర్,ఉపాధ్యక్షులు కొన్నింటి రాములు,వార్డు వడ్డె.సిద్ధన్న,రాంపూర్ గ్రామ వడ్డెర సంఘం నాయకులు,రాంపూర్ గ్రామ సర్పంచ్ కొత్తకోట సుచరిత రాజశేఖర్ రెడ్డి,ఎంపిటిసి ఉప్పరి పద్మమ్మ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు నాగన్న గారి నరసింహారెడ్డి,నాగన్న గారి అనిల్ కుమార్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు వార్డు మెంబర్ కలాలి లలితమ్మ,నాగన్న గారి మురళీధర్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ దళిత నాయకులు లావు శంకర్,ఎం.చిన్న శంకర్,వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు వివిధ కులాలకు మతాలకు చెందిన ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు.

## కొర్ర ఈశ్వర్‌లాల్‌నీ సన్మానించిన గెస్ట్ లెక్చరర్లు



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** కొండనాగుల ప్రభుత్వ శ్రీ ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న కొర్ర ఈశ్వర్ లాల్ ఈ మధ్యనే ఉస్మాని యా యూనివర్సిటీ, రాజనీతి శాస్త్ర విభాగం నుండి డాక్టరెట్ పట్టా పొందిన సందర్భంగా కళాశాల గెస్ట్ లెక్చరర్లు గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. డాక్టరేట్ పట్టా పొందిన కొర్ర ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని చదువులో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ కృష్ణ గోపాల్. గెస్ట్ లెక్చలర్లు బాలరాజు, శివ కుమార్, కిరణ్ కుమార్, మల్లయ్య, గోపాల్, వెంకటస్వామి, ముంతాజ్, గాయత్రి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తుల తాకిడి

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** గురువారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ఉదయానికి కురుమూర్తి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకు ప్రధాన క్యూలైన్లలో బారులు తీరి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. కొండపైగల శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారు, స్వామివారి పాదుకలైన ఉద్దాలను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి



**పానగల్ (మేజర్ న్యూస్):** వ్యవసాయ బావిలో దిగి బట్టలు ఉతుకుంటుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటన పానగల్ మండలంలో చోటు చేసుకుంది. పానగల్ ఎస్సై వేణు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రేమోద్దుల గ్రామానికి చెందిన బుసిరెడ్డిపల్లి నాగరాజు (39) అనే రైతు అదే గ్రామానికి చెందిన దయాకర్ అనే రైతుకు చెందిన వ్యవసాయ పొలాన్ని కౌలుకు సాగు చేస్తున్నాడని తెలిపారు. బుధవారం వ్యవసాయ పొలంలో నాటు వేసేందుకు కరిగెట చేసిన రైతు నాగరాజు పక్క వ్యవసాయ పొలంలోని బటోళ్ల బావిలో బట్టలు ఉతుక్కునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడని తెలిపారు. పక్కా వ్యవసాయ పొలం రైతులు సమాచారంతో నాగరాజు భార్య బుసిరెడ్డిపల్లి జ్యోతి, కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి వెతకగా నాగరాజు ఆచూకీ లభించలేదని తెలిపారు. గురువారం ఉదయం గ్రామస్తుల సహాయంతో నీటిని తొలగించగా బావిలో నాగరాజు మృతదేహం లభ్యమయిందని ఎస్ఐ తెలిపారు. మృతుడు నాగరాజు భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### - వెండి నగదు అపహరణ, కేసు నమోదు



**పానగల్ (మేజర్ న్యూస్ ):** తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగి నగదు తో పాటు వెండి గొలుసులు అపహరించిన సంఘటన బుధవారం రాత్రి పానగల్ మండలంలో చోటు చేసుకుంది. పానగల్ ఎస్సై వేణు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన మండ్ల పద్మ భర్త కూతురితో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటుందని సంక్రాంతి పండగకు గ్రామానికి వచ్చిన పద్మ బుధవారం రాత్రి పక్క ఇంట్లో పడుకొని గురువారం ఉదయం ఇంటికి రాగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉందని తెలిపారు. బాధితురాలు పద్మ ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువాలో వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయని, బీరువా లాకర్ పగలగొట్టి అందులో ఉన్న 32 తులాల వెండి, రూ.16వేల నగదును దొంగలు అపహరిం చుకు వెళ్లారని బాధితురాలు పద్మ ఫిర్యాదు చేయడంతో గ్రామానికి వెళ్లే సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** తాటిపాముల గ్రామ నివాసిలి కటికె గోపాల్ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా 5000 వేలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరంరాజశేఖర్ రెడ్డి, తాటిపాముల గ్రామఅధ్యక్షులు అంకె కురుమయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజగౌడ్, ఎస్సీసెల్ మండలం కోశాధికారి బండారు రంజిత్ కుమార్ సింగిల్విండో డైరెక్టర దాడి వాసుదేవ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జమ్మన్నగారి ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణ కుమార్ రెడ్డి, తోగుట నవీన్, కుమ్మరి ఈశ్వర్ పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# ఉన్నట్టా... లేనట్టా...?

### - ఈనెల 31 తో ముగియనున్న సర్పంచుల పదవీకాలం - పంచాయతీ ఎన్నిక నిర్వహణపై స్పష్టత కరువు
### - రిజర్వేషన్లపై ఎటు తేల్చని ప్రభుత్వం - ప్రత్యేక అధికారుల పాలకకు అవకాశం!
### - తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్న ఆశావహులు



**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు ఈనెల 31తో ముగియనున్నది. ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం అంతర్యం ఏమిటనేదానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. అయినా ఆశవహులు ఇప్పటినుంచి పోటీ చేసేందుకు తమ వర్గాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరుగుతాయా లేక కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఏమైనా మారుస్తుందా అన్న సందిగ్ధం నెలకొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు ప్రారంభించాలని కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం రిజర్వేషన్ల కేటాయింపుపై మాత్రం స్పష్టతనివ్వలేదు. మరోవైపు రిజర్వేషన్లు తమకు అనుకూలంగానే ఉంటాయనే ఉద్దేశంతో ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

**వివరాలు సేకరించిన అధికారులు :** పంచాయతీ పాలకవర్గాలకు ప్రభుత్వం 2019లో ఎన్నికలు నిర్వహించింది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలైన పంచాయతీలు,జిల్లా, మండల పరిషత్, మున్సిపాలిటీలకు కేటాయించిన రిజర్వేషన్లు పదేళ్లపాటు కొనసాగించేలా తీర్మానిస్తూ చట్టాన్ని రూపొందించింది. ఈ మేరకు మార్చి 2018న ప్రభుత్వం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. సవరించిన పి ఆర్ యాక్ట్ రిజర్వేషన్ల ప్రకారం పంచాయతీ ఎన్నికలను 2019 జనవరిలో మూడు విడతలుగా నిర్వహించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఫిబ్రవరి 2న ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ నెల 31తో ముగియనుంది. దీంతో ఎన్నికల నిర్వహణ ఆవశ్యంగా మారింది. ఆ దిశగానే ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు అవసరమైన ఏర్పాటులు చేసుకోవాలని పేర్కొంటూ గత నెల 5న ఉత్తర్వులు జారీ చేసింది.ఆ ఆదేశాల కనుగుణంగా అధికారులు వివరాలు సేకరించి సంబంధిత వెబ్ సైట్ లో నమోదు చేశారు.

***ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా? :*** మరో 18 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుడటంతో ఆ లోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో క్షేత్రస్థాయిలోను కసరత్తు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఆదేశాలు జారీ చేసిన నిర్ణీత గడువులోగా ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత జరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. ఇది జరిగితే గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇది ఎంపీ ఎన్నికల వరకు కొనసాగే అవకాశముంటుందని అధికారులు చెబుతున్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవి కాలం వచ్చే ఏడాదిలో ముగియనున్నది. వీటికి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో పంచాయతీ ఎన్నికలతో కలిపే వాటిని నిర్వహిస్తారనే చర్చ కూడా మొదలైంది.కొత్త ప్రభుత్వం సర్పంచులు, ఎంపిటిసి, జడ్పిటిసి లతోపాటు జడ్పీ చైర్మన్ పదవుల రిజర్వేషన్ల సైతం మారుస్తుందనే ఊహాగానాల నేపథ్యంలో ఆశావుహులు ఇప్పటి నుంచే తమ ప్రయత్నాలుప్రారంభించారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**ఎలాంటి ఆదేశాలు రాలేదు :** స్థానిక సంస్థలకు సంబదించిన రిజర్వేషన్ల మార్పుపై ఇప్పటిదాకా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రిజర్వేషన్లను కొనసాగిస్తూ చట్టం చేసింది. కొత్త ప్రభుత్వం వాటిని కొనసాగిస్తుందా లేక మారుస్తుందా అనే దానిపై ఆదేశాలు వస్తే తప్ప తెలియదు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటాం. ***-పద్మ,ఎంపీఓ, ఉండవెల్లి***



**సకాలంలో నిర్వహించాలి :** పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వాహించాలి. లేదంటే పాత సర్పంచ్ లకే అధికారం ఇవ్వాలి. ఏడాది గా ప్రభుత్వాలా నుంచి నిధులు మంజూరు కాక అప్పుల పాలవుతున్నాం. పంచాయతీ నిర్వహణ భారమవుతుంది. సంత్సరానికి సంబందించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. పెండింగ్ బిల్లులు చెలించాలి.

***- ఈ శేషన్ గౌడ్, సర్పంచ్, కంచుపాడు***

## కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ స్థానికుడైన తనకే కేటాయించాలి

### - తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షిని కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య స్థానికునిడిని అయిన నాకు నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ను కేటాయించాలని గురువారం రోజు హైదరాబాదు గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి ని తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఇంచార్జ్ మహేష్ కుమార్ గౌడ్ ను నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ను తన అనుచర గణంతో కలిసినట్లు కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాయకులే ఉన్నారని వారి వల్ల ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు స్థానికుడైన తనకు టికెట్ ఇచ్చినట్లయితే గెలుపు సునాయసమవుతుందని అలాగే నియోజకవర్గం అభివృద్ధికి అంకిత భావంతో పని చేసి అభివృద్ధి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు తాను గత 30 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట కల్వకుర్తి వనపర్తి నియోజకవర్గాల వారికి వైద్య సేవలు అందిస్తూ ఆయా నియోజకవర్గాల ప్రజలతో కార్యకర్తలతో నాకు తత్సంబంధాలు ఉన్నాయని పై నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో సుపరిచితుడనని అలాగే గతంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తరఫున పై ఐదు నియోజకవర్గాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలతో కార్యకర్తలతో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు తాను 1996 నుంచి ఎంపీ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నానని అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా ఉంటూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడం జరిగిందని అన్నారు 2014 సంవత్సరంలో అధిష్టానం నిర్ణయం మేరకు నంది ఎల్లయ్య గెలుపును తన భుజస్కందాలపై వేసుకొని గెలిపించుకోవడం జరిగిందని అలాగే 2019 సంవత్సరం ఎన్నికలలో తాను పార్లమెంట్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేయగా మాజీ పార్లమెంటు సభ్యుడు మల్లురవి కి ఈ ఒక్కసారి చివరి అవకాశం ఇద్దామని 2024 లో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తప్పనిసరిగా మీకు అవకాశం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం హామీ ఇవ్వడంతో తాను ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టు తెలిపారు అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గారు కూడా 2024 ఎన్నికలలో పార్లమెంట్ టికెట్ మీకే ఇప్పిస్తానని ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరడంతో తన ప్రయత్నాన్ని విరమించుకున్నానని తెలిపారు తాను కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన వ్యక్తిని అని అలాగే నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 30 సంవత్సరాల క్రితం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించి వైద్య సేవలు అందిస్తున్నానని ఈసారి తనకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ కేటాయించినట్టయితే తాను గెలిచి తెలంగాణ రాష్ట్రాన్ని కానుకగా ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి తన గెలుపును కానుకగా ఇస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీపా దాసు మున్షి పిసిసి ఇంచార్జ్ మహేష్ కుమార్ గౌడ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు లను కలిసిన వారిలో జెట్టి వెంకటేష్ చంటి మధు జంబులయ్య జంపుల తిరుపతయ్య సూరి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ) 2024 ఏడాది క్యాలెండర్ ను మహబూబ్నగర్ ఎమ్మెల్యే య న్నం శ్రీనివాస్ రెడ్డి యూనియన్ నాయకులు ఏఐటీయూ సీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని, కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో వైద్య సిబ్బంది ప్రాణాలకు తెగించి రోగులకు ప్రానధాతలగా నిలిచారని గుర్తు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం ధోరణి ప్రదర్శించకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరెంటెంట్ డాక్టర్ జీవన్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, పి సురేష్, కార్మికులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానందుని జీవిత చరిత్రను చదవడం ద్వారా ఎంతో స్ఫూర్తిని పొందుతారన్నారు. పాఠశాలలో స్వామి వివేకానంద జీవిత జీవిత చరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలను ప్రదర్శించారు. ఫోటో ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసింది. స్వామి వివేకానందుని జీవితంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** గురువారం జాతీయ యువజన దినోత్సవం 2024ను ఎన్‌ఎస్‌ఎస్ 9వ యూనిట్ పాలమూరు విశ్వవిద్యాల యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె ప్రవీణ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎన్‌ఎస్‌ఎస్ సెల్, ముఖ్య వక్త డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్, ప్రిన్సిపాల్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె నాగసుధ, ప్రత్యేక ఆహ్వానితుడు డాక్టర్ కె శ్రీధర్ రెడ్డి బాలుర హాస్టల్ వార్డెన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కార్యక్రమంలో డాక్టర్ కుమార్, డాక్టర్ ఎం అరుంధతిరెడ్డి, అతిథులు స్వామి వివేకానంద ఉల్లేఖనాలు మరియు జీవిత చరిత్రపై ప్రసంగించారు. తరువాత ముఖ్యవక్త డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపాల్, ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్ తన బోధన మరియు అంకితభావంతో పని చేయడం ద్వారా భగవంతుడిని కనుగొనడం నుండి భారతదేశంలోని యువతను మేల్కొల్పడం వరకు తన జీవిత ప్రయాణాన్ని స్పష్టంగా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన 60 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు యువతా మేలుకో పుస్తకాలను ఎన్‌ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ పంపిణీ చేశారు.



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని ఖాన్‌దొడ్డిలోని ప్రాథమిక పాఠశాలలో (శుక్రవారం పాఠశాల కు సెలవు కారణంగా) స్వామి వివేకానంద జయంతి పురస్కరించు కుని గురువారం జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ప్రధా నోపాధ్యాయులు ఢీ.శేఖర్, ఉపాధ్యా యులు నల్లే శివరాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని సూక్తులు, విద్యార్థులకు, యువత భవిష్యత్తుకు ఉపయోగపడతాయన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు రంగవల్లి పోటీలునిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, ఎస్‌ఎంసి చైర్మన్ మల్లికార్జున్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన పిఆర్టియు నాయకులు



**నర్వ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజక వర్గం నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని నియోజకవర్గ పరిధిలోని పిఆర్టియు టిఎస్ నర్వ మండల అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం మల్లేష్,కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం అంతకంటే ముందు పిఆర్టియు మక్తల్ శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు టిఎస్ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగ ఆవిష్కరించారు. గతంలో రాయికోడ్ గ్రామంలో మహాత్ములు సావిత్రిబాయి,జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహావిష్కరణకు విచ్చేసి,తమ నైతిక మద్దతు తెలియజేసిన సందర్భాన్ని మరోసారి గుర్తు చేసి ధన్యవాదాలు తెలియజేయటం జరిగిందనీ మల్లేష్ అన్నారు.

## రాచాల క్రీడాకారునికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించిన సామాజికవేత్త

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జహంగీర్ తెలిపారు.ఈ సందర్భంగా తుమ్మల స్టేడియం నందు షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గురువారం రాచాల క్రీడాకారునికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందించిన షేక్ అబ్దుల్ జాంగిర్ మరియు కౌకుంట్ల,రాచాల,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులను సకాలంలో చెల్లించాలి - జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్ :** రైతుబంధు నిధులను రైతులకు కాలంలో చెల్లించాలని జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘ అధ్యక్షులు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిషత్ లో నిర్వహించిన జెడ్ పి 3 వ స్థాయి సంఘ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. వ్యవసాయ అనుబంధ అంశాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం కింద డీడీలు చెల్లించిన వారందరికీ గొర్రెలు ఇవ్వాలని అన్నారు. రైతు బంధు నిధులను రెసితులకు సకాలంలో చెల్లించాలన్నారు. రైతు భీమా, రైతు వేదికల వినియోగం, వాన కాలం ధాన్యం సేకరణ, పశు సంవర్ధ, ఉద్యాన మరియు పట్టుపరిశ్రమల పథకాలు, ఆయిల్ ఫామ్ తోటల పెంపకం,ఆటవిశాఖ, మత్స శాఖల అంశాలపై చర్చ జరిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి ఈ ఓ జ్యోతి ,స్థాయి సంఘ సభ్యులు, వ్యవసాయ, పశు సంవర్ధక ,ఉద్యాన, బుగర్భ జల శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మరికల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సూర్యచంద్ర కన్వెన్షన్ లో గురువారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నారాయణపేట, మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిల ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు దాదాపు 64 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్.జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ యువ నాయకులు అంజిరెడ్డి, హరీష్, రామకృష్ణారెడ్డి.పసుపుల రాజు, మండల తహసీల్దార్ సునీత, ఆర్ఐ శ్రీశైలం, వివిధ శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారించాలి : తపస్ డిమాండ్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సమస్యల న్నింటినీ పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర బాధ్యులు వి.కరుణాకర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం నాడు మండలంలోని గాజులపేట ఉన్నత పాఠశాల లో మండల నోడల్ అధికారి మహమ్మద్ ఖాజా తపస్ కొత్త సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ, జోన్ 2 లోని జిల్లా పరిషత్ ప్రధా ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు ఆగిపోయాయని, అందరి పదోన్నతులు మరియు బదిలీలు జరిగే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగానికి సంబంధించిన టువంటి అనేక సమస్యలు సిపిఎస్ రద్దు, 398 వారికి ప్రత్యేక నోషనల్ ఇంక్రిమెంట్స్, పండిత్ పీఈటీల అప్గ్రడేషన్ ను పూర్తిచేయడం,317 జీవో బాధితులకు న్యాయం చేయడం,పదోన్నతులకు టెట్ నుండి మినహాయింపు నివ్వడం, ప్రతి పాఠశాలకు స్కావెంజర్ను నియమించడం మొదలైనటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జయప్రకాశ్, మన్నెపు రెడ్డి,మల్లేష్, వెంకటేష్, రాములు, శివానంద్, సరళ, శారద, సుగుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అడుగు జాడల్లో నడుద్దాం - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నాటి స్వాతంత్ర్య సమర యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అడుగు జాడల్లో నడుద్దామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ అన్నారు. వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి బీరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశా మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డే సంఘము అధ్యక్షుడు దాసరి భూమయ్య, ఆ సంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పసుపుల గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, వనపర్తి పట్టణ అధ్యక్షుడు కె. గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.

## ఇటిక్యాలపాడు స్టేజీలో ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలుపాలి : డిపో మేనేజర్‌కి వినతి పత్రం



**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** మండల పరధిలోని ఇటిక్యాలపాడు గ్రామంలో 16వందల జనాభా కలిగి అరమైళ్లు దూరంలో హైవే కలదు. ఇటిక్యాల పాడు గ్రామానికి ప్రధాన రహదారి హైవేపై నుండే గ్రామానికి చేరుకుం టారు. విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు నిత్యం వందల సంఖ్యలో ఇతర ప్రాంతాలకు వెళ్తారు. కానీ ప్రభుత్వ బస్సులు ఈస్టాప్ లో నిలపడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జల్లాపురం స్టాప్ లో నిలుపుతున్నారు. ఇటిక్యాలపాడు గ్రామానికి స్టాప్ ఏర్పాటు చేసి ఎక్స్ ప్రెస్, ఆర్డీనరీ బస్సులు నిలుపాలని ఇటిక్యాలపాడు సర్పంచ్ సురవరం లోకేశ్వర రెడ్డి, కంచుపాడు సర్పంచ్ శేషన్‌గౌడ్ గద్వాల డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. తప్పకుండా బస్టాప్ ఏర్పాటు చేసి బస్సులు నిలుపుతామని గద్వాల డిపో మేనేజర్ మంజులా రెడ్డి తెలిపారు. వీరితోపాటు కంచుపాడు సర్పంచ్ శేషన్ గౌడ్ అలంపూర్ చౌరస్తా రోడ్డు నుండి ఉండవెల్లి మండల పరిధిలోని, ఉండవెల్లి, కంచుపాడు,తక్కశిల, శ్రీరాంనగరు, ప్రాగటూరు, శేరిపల్లె మరియు మారమునగాల 1%ఔ%2 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం గ్రామాల ప్రణికులకే కాక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, విద్యార్థినిలకు అందుబాటులో తీసుకుని రావాలని మేనేజర్ కు విన్నవించడం జరిగింది. లోకేశ్వర రెడ్డీ, శేషన్ గౌడ్, పాల్గొన్నారు.

## ప్రతిఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో సేవ చేయాలి - మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి తమ విధుల పట్ల అంకితభావంతో విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు మంచి సేవలను అందిస్తుంటారని అల్లంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అహ్మద్ షరీఫ్ ఇక్కడి నుండి మహబూబ్నగర్ మున్సిపాలిటీ కి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు మున్సిపాలిటీలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి ఆయా కార్యాలయంలో ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగిపై ప్రజలలో మంచి సేవా భావం అభిమానులు కలిగి ఉంటాయని అందులో అల్లంపూర్ మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ అహ్మద్ షరీఫ్ ప్రజలలో అభిమానం పొంది ప్రజలకు మంచి సేవలు చేసి కార్యాలయంలో మంచి పేరు ప్రఖ్యాతలు గావించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్ ,ఇంతియాజ్ అలీ, పుష్పలత ,జయరాజు ,సుష్మ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ నారాయణ ,మద్దిలేటి, రామాంజనేయులు ,ఆంజనేయులు, నితీష్ కుమార్ ,రహిమతుల్లా, రామకృష్ణ ,షేక్షావలి, రమేష్ నాయుడు, తిరుపాలు మరియమ్మ కోఆప్షన్ నెంబర్ అల్లా బకాష్,, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలల కార్యవర్గం ఎన్నిక




**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శిగా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు. వీరిని ప్రత్యేకంగా అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఉన్నతికై కృషి చేస్తామని తెలిపారు . కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్ ,అప్సర్ భాష, జహీర్ అక్తర్, భాస్కర్ రెడ్డి, నారాయణ గౌడ్ ,రమేష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాంకుమార్ రమేష్, ఈశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు, సాంబయ్య గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, శేషమ్మ అంజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్ రెడ్డి తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతువేదిక దగ్గర గురువారం నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబ రాక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా కల్యాణ లక్ష్మీ చెక్కులను అందిస్తామన్నారు ప్రజాపాలన దరకఖాస్తు చేసుకున్న అందులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు ఇంకా చాలా మంది లబ్దిదారుల చెక్కులు పెండింగ్ లో ఉన్నాయన్నారు వాటినికూడ త్వరలో అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బక్క నర్సప్ప సింగిల్ విండో అధ్యక్షడు పుట్టి ఈదప్ప జెడ్పీటీసీ లావణ్య తహిల్దర్ నాగజ్యోతి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, శరణ్ నాయక్, ఖాజ, లక్ష్మణ్, సాలే శ్రీనివాసు, కాన్‌కుర్తి, ఎ%శీ%పిటిసి బస్వరాజు గదప సర్పంచ్ రాములు బాపాన్ పల్లి ఎంపిటిసి, చంద్రశేఖర్ వత్తుగుండ్ల హన్మంతు అయ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితను సమర్థవంతంగా చేయాలి

### - అదనపు కలెక్టర్ తిరుపతిరావు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా చేపటాలని అదనపు కలెక్టర్ తిరుపతిరావు సూచించారు గురువారం గోపాల్పేట తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల పెట్టుకుని ఓటర్ జాబితా సవరించాలని ఎవరికైనా ఓటరుకు ఒకే చోట ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ముఖ్యంగా వలసలు వెళ్లే వారికి రెండు చోట్ల ఓటర్ లిస్టులో ఉండే అవకాశం ఉంద ని అలాంటిది గుర్తించి చర్యలు తీసుకోవాలని రెండు చోట్ల ఉన్నవారి కి నోటీసులు ఇవ్వడం సెల్ఫోన్ ద్వారా తెలుసుకొని సరిచేయాలని తెలిపారు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎంతవరకు కంప్యూటర్ కరుణా చేశారని తాసిల్దార్ శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు మండలంలోనీ 15 గ్రామ పంచాయతీలు ద్వారా స్వీకరించిన దరఖాస్తులను తొందరగా అప్లోడ్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదయ్య జూనియర్ అసిస్టెంట్ శివ ఉన్నారు.

## క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండలం మర్లపాడు , అక్కారం గ్రామాల్లో సంక్రాంతి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది టోర్నమెంట్ ప్రారంభోత్సవంకు ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాకారులతో కలిసి బ్యాటింగ్ చేసి ఉత్సాహపరిచారు అదే విధంగా క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయనీ క్రికెట్ క్రీడకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆట అని ఈ ప్రాంతం నుండి ఎక్కువమంది క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి వెలుగులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాటికి కావాల్సిన ప్రోత్సాహం ప్రభుత్వం నుండి అందిస్తా మని తెలిపారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, కాంగ్రెస్ స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ రెడ్డి, జెడ్పిటిసి మంత్రియా నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జనవరి 12న వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకుని నేడు జిల్లా పరిషత్ హైస్కూల్ (బాయ్స్) నాగర్ కర్నూల్ నందు జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ ఛైర్మన్ డా.కె. సుధాకర్ లాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 12 రాగానే... భారతీయులంతా యువజన దినోత్సవం జరుపుకుంటారని అందుకు ప్రధాన కారణం స్వామి వివేకానంద. ఆయన జయంతి సందర్భంగా ఏటా దీన్ని నిర్వహిస్తారనీ రామకృష్ణ పరమహంస దగ్గర అన్ని బోధనలూ, భారతీయ సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలు, యోగా వంటివి తెలుసుకున్న వివేకానంద.. వాటిని అమెరికా సహా చాలా దేశాలకు వెళ్లి బోధించారన్నారు. అలా ఆయన భారతదేశ గొప్పతనాన్ని విదేశీయులకు చాటిచెప్పారు. ఈ క్రమంలో ఆయన చాలా కష్టాలు ఎదుర్కొన్నారని. దాదాపు 6 నెలల పాటూ రోజూ ఒక అరటిపండు మాత్రమే తిని ఉన్నారని తెలిపారు. స్వామి వివేకానంద భారతీయుల్లో ఐక్యతను, జాతీయతా భావాన్ని తట్టిలేపారని ఆయన బోధనలు, సందేశాలూ అప్పట్లో యువతను సన్మార్గంలో నడిపించాయని అందుకే ఆయన యూత్ ఐకాన్ అయ్యారనీ వీరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మేమొంటో తో పాటు సర్టిఫికెట్ నీ అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ శ్రీధర్, జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ డి. కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్ కుమార్, పాఠశాల కన్వీనర్ శ్రీలత ఉపాద్యాయులు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అవరణలో దళితబంధు లబ్ధిదారుల ధర్నా





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** గత తెలంగాణ ప్రభుత్వం సంక్షేన్ చేసిన దళిత బంధు పథకం ద్వారా ప్రతి నియోజక వర్గంకి 11.వందల మంది దళితులకు స0క్షన్ అయినా నిధులు. మన ఖాతాలో జమ ఐఏ వరకు దశలవారీగా పోరాడుతూ మన కార్యాచరణ పాటిస్తూ పోరాడుదామని. దేవరకద్ర మాజీ మార్కెట్ .ఛైర్మన్ దోబ్బలి ఆంజనేయులు. బాల్‌రాజు దళిత బంధు లబ్ధిదారులు. అందరు కలిసి ఈరోజు గురువారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఆవరణలో ధర్నా రాస్తారోకో చెప్పటారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుబంధు ఏ విధంగా అయితే కథలో డబ్బులు వేస్తుందో మన దళిత బంధు కూడా అదే విధంగా వేసే వరకు దళిత బంద్ సాధించేవరకు ప్రతి ఒక్క కార్యకర్త కదిలి రావాలి దేవరకద్ర జడ్చర్ల మహబూబ్నగర్ ఇలా మండల లకు సంబంధించి దళితులు ఎంతమంది ఉన్నారో ఆ0తమంది కమిటీలుగా వేసుకొని. ముందుకు కదలిరావలని.మనకు ఏ విధంగా అయితే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు బంద చేసి . దళిత బంధు అనే పథకాన్ని పెట్టి దళితులు ఎదగాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతోనే గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందో కాబట్టి ఆ నిధులు తప్పకుండా దళితులకు వేయాలని. ఇప్పుడు ఉన్నా వచ్చిన ముఖ్యమంత్రి దళితులకు 12 లక్షలు. రూపాయలు ఇస్తామని చెప్పారు మాకు 12 లక్షలు ఇస్తారా 10 లక్షలు ఇస్తారా కానీ మొత్తానికి మాకు దళితులకు నిధులు ఇచ్చేవరకు పోరాటాలు చేస్తామని వారు అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ దళిత బంధు లబ్ధిదారులకు దళిత బంధు తప్పనిసరిగా ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు నియోజకవర్గం లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్





**గద్వాల మేజర్ న్యూస్ :** విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం జోగులాంబ గద్వాల పట్టణంలోని బీసీ, ఎస్సీ, సంక్షేమ హాస్టల్ లను అదనపు కలెక్టర్లతో కలిసి జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్లోని వంటగదిని, భోజనశాల, డార్మిటరీలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ పిల్లలతో కలెక్టర్ మాట్లాడారు. ఉదయం ఏం తిన్నారని అడుగగా కిచిడీ తిన్నామని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. రికార్డ్స్ అన్ని పరీసీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని, విద్యార్థులకు పాలు, గుడ్లు, అరటిపళ్లు మెనూ ప్రకారం ఇవ్వాలని వార్డెన్ కు ఆదేశించారు. పిల్లలు ఎందుకు తక్కువ ఉన్నారని వార్డెన్ ను అడుగగా కొంతమంది పిల్లలు ఊళ్లకి వెళ్లారని వార్డెన్ సమాధానం ఇచ్చారు. అందుకు కలెక్టర్ చదువుకునే పిల్లలు బడిలో ఉండాలని, స్కూల్ పూర్తి అయి న తర్వాతనే వెళ్లాలని అన్నారు. ఎట్టి పరిస్థితిల్లో పిల్లలు బడిలో ఉండేటట్టు చూడాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, అందించాలని తెలిపారు. అనంతరం చింతలపేటలోని బాలుర ఉన్నత పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి 8, 9, 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది యూని ఫార్మ్ లేని విద్యార్థులను గమనించి విద్యార్థులకు యూనిఫారమ్ ఎందుకు లేదని ప్రదానోపద్యాయులను అడిగారు. విద్యార్థులకు స్కూల్ డ్రస్, బ్యాడ్జి, హాజరు శాతం క్లాసు వారిగా తప్పనిసరిగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత గా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ సంవత్సరం 10/10 మార్కులు వచ్చేలా చూడాలని అన్నారు. అన్ని స్కూల్స్ లో విద్యార్థులకు స్కూల్ డ్రెస్, బ్యాడ్జి, హాజరు , మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని ఇంచార్జి జిల్లా విద్యాదికారికి ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రదానోపాద్యాయుడికి మెమో జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఇంఛార్జ్ డీఈఓ ఇందిర, హైస్కూల్ హెచ్ ఎమ్, ఆనంద్ నిలయం వార్డెన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.